01ATP29F_01ATP29F.qxd 29-08-2024 PM 10:59 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 30 ఆగష్టు 2024 పేజీలు : 04


# తెలుగుభాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 29 ప్రభాతవార్త**

తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించి జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్, గిడుగు రామమూర్తిపంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు అనేది మన భాష అని తాను కర్ణాటక నుండి వచ్చి తెలుగు నేర్చుకున్నానని ప్రతి సమావేశంలో పర్యటనలోతెలుగులోనే మాట్లాడు తున్నానన్నారు. తీయనైన తెలుగుభాషను ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా మారుతూ వుంటుందన్నారు. అనంతరం జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ తెలుగుభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషించతగ్గ విషయమన్నారు. జాతీయ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి, గిడుగు రామ్మూర్తిపంతులు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా స్థాయి స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులు-2023 అందచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఇఓ వరలక్ష్మి, డిప్యూటి డిఇఒలు, జిల్లా అధికారులు, పిఇటిలు, విద్యా క్రీడాశాఖాధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్




# తిమ్మసముద్రం వద్ద సోలార్ కంపెనీల కోసం భూముల పరిశీలన

### - తిమ్మసముద్రంలో సోలార్ కంపనీల ఏర్పాటుకు అనుకూలం

### - ఎపిఐఐసి అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ వెల్లడి

**కళ్యాణదుర్గం, అగస్టు 29 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామం వద్ద సోలార్ కంపనీల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అదేశించారు. గురువారం మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం వద్ద ఎపిఐఐసి అధ్వర్యంలో సోలార్ పార్కు ఏర్పాటు కోసం కేటాయించిన భూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ పార్కు ఏర్పాటు కోసం తిమ్మసముద్రం గ్రామం వద్ద సర్వేనెంబర్లు 221,743,835,836,222,830లలో 1,023.63 ఎకరాల భూమికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అనంతపురం-కళ్యాణదుర్గం జాతీయ రహదారికి కేవలం 16 కిలోమీటర్ల దూరంలో తిమ్మసముద్రం గ్రామం ఉందని, సోలార్ పార్కు ఏర్పాటుకు అనువుగా ఉందని, సోలార్ కంపనీ ప్రతినిదులకు భూములను చూపించి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎపిఐఐసి అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా 9 ఎకరాల భూమి సిసిఎల్ఏలో పెండింగ్‌లో ఉందని అధికారులు వివరించగా, ఈ వ విషయమై మానిటర్ చేయాలని



తిమ్మసముద్రం వద్ద సోలార్ కంపనీల ఏర్పాటుపై భూములను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్,

సూచించారు. అంతేకాకుండా తిమ్మసముద్రం గ్రామంలో ఎంత భూమి అందుబాటులో ఉంది, నీటి లభ్యత, ఎన్ని అడుగుల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి, ఎన్ని ఎకరాల భూమి చదునుగా ఉంది అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మ్యాప్ ద్వారాభూమికి సంబందించిన వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అర్‌డిఓ రాణి సుస్మిత, ఎపిఐఐసి జూనియర్ మేనేజర్ సాగర్, తహసిల్దార్ భాస్కర్, ఎపిఐఐసి సర్వేయర్ షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషను ప్రేమిస్తే...అమ్మను గౌరవించినట్లే...

### - క్రీడా నాయకత్వానికి ధ్యాన్‌చంద్ పునాది వేశారు - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిది:**

మాతృభాషతోనే మానవ జాతి మనుగడ సాధ్యమవుతుందని, అలాంటి మాతృభాషను ప్రేమిస్తే మన అమ్మను గౌరవించినట్లేనని శ్రీసత్యసాయి జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్ వ్యాఖ్యానించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు మీకోసం సమావేశ మందిరంలో తెలుగు అధికార భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని గిడుగు వెంకటరామ్మూర్తి, భారత హాకీ జట్టు అత్యుత్తమ నాయకుడిగా పేరొందిన దివంగత మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, అప్పట్లో గ్రాంధిక భాషకు పట్టం



గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపాటాలకు నివాళురల్పిస్తున్న జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్



ఛాయ చిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

కడుతున్న రోజుల్లో వ్యవహారిక భాషను కాపాడటానికి గిడుగు వెంకటరామ్మూర్తి పోరాటం చేశ్శారని గుర్తు చేశారు. ఆయనతో పాటు ఏవిఎన్ కళాశాల ప్రధాన అధ్యాపకుడు శ్రీనివాస అయ్యంగార్, గురజాడ అప్పరావు కలసి వ్యవహారిక భాషలలో బోధనోద్యమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇందుకు కోసం ఆయన తెలుగు పత్రికను ప్రారంభించారని, ఆ మహనీయులు ఆ కాలంలో కష్టపడి మంచి ఫలితాలు సాధించారన్నారు. నేటితరం యువత వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే భారత దేశంలో దివంగత మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి ఆగస్టు 29న క్రీడా రంగంలో ఆయన చేసిన విశేష కృషిని స్మరించుకుంటూ నేడు క్రీడా దినోత్సవం నిర్వహించుకుంటున్నట్లు తెలియజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ 1928, 1932, 1936 ఒలంపిక్ హాకీ క్రీడల్లో మూడు స్వర్ణ పతాకాలను గెలుచుకోవడంలో కీలక పాత్రపోషించారని, ఆయన హాకీ మైదానంలో చూపిన ప్రతిభ, జట్టు సమైక్య కృషి విజయం కోసం వారి వ్యూహం చరిత్రలో ఎప్పటికీ గుర్తుండేలా చేశాయన్నారు. ధ్యాన్‌చంద్ కేవలం హాకీ క్రీడల్లోనే కాకుండా క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, దేశ భక్తి విషయంలో కూడా ప్రత్యేకంగా నిలిచారని, 1956 భారత ప్రభుత్వ ఆయన సేవలను గుఇర్తంచి పద్మభూషణ్ అవార్డును ప్రదానం చేయడం జరిగిందన్నారు. క్రీడానాయకత్వానికి ధ్యాన్‌చంద్ పునాది వేశారని ఆయన సేవలు అజరామరమైనవన్నారు. త్వరలో క్రీడా రంగానికి సంబంధించి విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని కలెక్టర్ జిల్లా క్రీడా సాధికరసంస్థ అధికారులను ఆదేశించారు. విద్యార్థులుకలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఛాయచిత్ర ప్రదర్శనను తలికించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనరంతం పిఇటిలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా సాధికార సంస్థ జిల్లా అధికారి ఉదయ్ భాస్కర్, టూరిజం అధికారి ప్రతాప్ రెడ్డి, పిఇటిలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ మెరుగుదలకు కృషి చేయండి

### - నగరంలోని రద్దీ ప్రాంతాలలో పర్యటించిన ట్రాఫిక్ పరిస్థితులను,కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలించిన ఎస్పీ

### - జిల్లా కేంద్రంలో వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోండి





కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ, చిన్నారులతో మాట్లాడుతున్న ఎస్పీ

**అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ మెరుగుదలకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. నగరంలోని రద్దీ ప్రాంతాలలో ఆయన గురువారం పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను, కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలించారు. స్థానిక సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ జంక్షన్, శ్రీకంఠం సర్కిల్, క్లాక్ టవర్, కళ్యాణదుర్గం బైపాస్, తపోవనం కూడళ్లలో పర్యటించి ఆయా ప్రాంతాలలో వాహనాల రాకపోకలను నిశితంగా పరిశీలించి సులువుగా సాగేందుకు కొన్ని సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలో వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రద్దీ ఉన్న కూడళ్లలో రోడ్డుకు అనుకుని వాహనాల పార్కింగ్‌కు అనుమతి ఇవ్వొద్దన్నారు. నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జీబ్రా లైన్లు, ఫ్రూలెస్ట్‌ల కోసం ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటోలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా ఆటో డ్రైవర్లు, యూనియన్లతో మాట్లాడి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేని ప్రదేశాలలో స్టాండులు ఏర్పాటు చేయించాలన్నారు. ఇంకా కొన్ని కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. జిల్లా ఎస్పీతోపాటు ట్రాఫిక్ సిఐ రఘుప్రసాద్, నాల్గవ పట్టణ సిఐ సాయినాథ్, ఆర్ఐ మధులు వెంట వెళ్లారు.

**జిల్లా పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ :**

జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను జిలా ్ల ఎస్పీ గురువారం పరిశీలించారు. ముందుగా కమాండ్ కంట్రోల్ రూమ్, డయల్ 100, సైబర్ క్రైం, టివి వాచ్ రూం, తదితర విభాగాలను జిల్లా ఎస్పీ గురువారం విజిట్ చేశారు. ఆయా విభాగాల పనితీరు, నిర్వహణపై సమీక్ష చేశారు. వీటి నిర్వహణలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేయాలనే ఉద్దేశ్యంతో ఎస్పీ ఈ విభాగాలలో పని చేస్తున్న ప్రతీ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణల కోసం ఏర్పాటు చేసిన సిసికెమెరాలను కమాండ్ కంట్రోల్ ద్వారా వీక్షించి పలు సూచనలు చేశారు. అనంతపురం నగరంతోపాటు అన్ని మున్సిపల్ పట్టణాలలోని శివారు ప్రాంతాలు సైతం కవర్ అయ్యేలా సిసి కెమెరాలను సిద్ధం చేసి నిఘా ఉంచాలన్నారు. ప్రజలు ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం జిల్లాలో ఏ విధంగా నడుస్తోందో, ఎన్ని కెమెరాలు పని చేస్తున్నాయో అడిగి తెలుసుకోవడంతోపాటు మరింత మెరుగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీసు ప్రీ ప్రైమరీ రక్షక్ పాఠశాల, సిపిసి క్యాంటీన్, రామాలయం, షాదీఖానా, దర్గా, చర్చిలను సందర్శించి వాటి నిర్వహణపై అడిగి తెలుసుకుని మరిన్ని సూచనలు చేశారు.

# క్రికెట్ అభిమానులకు అనంతలో ధనాధన్ విందు

### - వచ్చే నెల 5 నుంచి 22వ తేది వరకు దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ - పాస్‌లు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం

### - ఈ నెల 31న ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో పాస్‌ల జారీ - ఏసీఏ త్రిమెన్ కమిటీ మెంబర్ మాంచో ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,ఆగస్టు29,ప్రభాతవార్త:**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాంచోఫెర్రర్

దేశీయ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ వచ్చే నెల 5 నుంచి 22వ తేది వరకు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) త్రీమెన్ కమిటీ మెంబర్ ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ వెల్లడించారు. దులీప్ కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కె.ఎస్.సాబుద్దీన్, ఏడీసీఏ కార్యదర్శి కె.మదు ఆచారి, కమిటీ సభ్యులు పగడాల మల్లికార్జున, జోన్న జయప్రకాష్‌లతో కలసి గురువారం అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో మాంచో ఫెర్రర్ మీడియాతో మాట్లాడారు. అనంతపురంలో మొత్తం 5 మ్యాచ్‌లు నిర్వహిస్తున్న తెలిపారు. ఇందుకోసం చక చక ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదేవిధంగా భారి భద్రత కల్పించే విశయమై పోలీసులు దృష్టి సారించారు. మ్యాచ్ తిలకించేందుదు ప్రతి రోజు 4 వేల పాలస్‌లను జారి చేస్తామన్నారు. ఒక్కకికి ఒక్క పాసన మాత్రమే ఆస్తామన్నారు. మ్యాచ్ రోజు ఉదయం 8.30 గంటల నుండి 10.30 గంటల వరకు మాత్రమే పాస్లఉ ఉన్న వారిని పంపిస్తామన్నారు.

**స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం.....** అనంతపురం క్రికెట్ చరిత్రలో తొలిసారిగా దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్‌ను స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది. క్రికెట్ చూసేందుకు వచ్చే అభిమానుల వాహనాల కోసం ప్రత్యేకంగా పార్గింగ్‌ను ఏర్పాటుచేస్తున్నాము. క్యాంపస్‌లో స్నాక్స్ కౌంటర్ కూడా అందుబాటులో ఉంటుంది.

**మ్యాచ్‌ల షెడ్యూల్ :** సెప్టంబర్ 5 నుంచి 8 వరకు (టీమ్ సి- టీమ్ డి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్, సెప్టంబర్ 12 నుంచి 15 వరకు (టీమ్ ఏ - టీమ్ డి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ , సెప్టంబర్ 12 నుంచి 15 వరకు (టీమ్ బి - టీమ్ సి) ఆర్డీటీ స్టేడియం-బీ గ్రౌండ్ , సెప్టంబర్ 19 నుంచి 22 వరకు (టీమ్ ఏ - టీమ్ సి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ , సెప్టంబర్ 19 నుంచి 22 వరకు (టీమ్ బి - టీమ్ డీ) ఆర్డీటీ స్టేడియం-బీ గ్రౌండ్

**దులీప్ ట్రోఫి కోసం జట్ల జాబితా**

**టీమ్ ఏ :** శుభమన్ గిల్, మయాంక్ ఆగర్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురేల్, కేఎల్ రాహుల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కోట, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దిప్, ప్రశిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహమ్మద్, అవేష్ ఖాన్, విద్వాద్ కావరప్ప, కుమారన కుశ్రగా, శాశ్వత్ రావత్

**టీమ్ బీ :** అభిమన్యూ ఈశ్వరన్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్‌రెడ్డి, వాసింగ్టన్ సుందర్, నవదీప్ సైనీ, యశ్.దయాల్, ముఖేష్ కుమార్, రాహుల్ చాహర్, సాయి కిషోర్, మెహిత్ అవస్తి, జగదీశన్

**టీమ్ సీ :** రుతురాజ్ గైక్వార్డ్, సాయి సుదర్శన్, రజత్ పతిదార్, అభిషేక్ పోరెల్, సుర్య కుమార్ యాదవ్, ఇంద్రజిత్, హృతిక్ షోకిన్, మానవ్ సుతార్, గౌరవ్ యాదవ్, వైశాక్ విజయ్ కుమార్, అన్షుల్ ఖాంబోజ్, హిమాన్స్ చౌహన్, మయాంక్ మార్కెండే, ఆకాష్ సేన్‌గుప్తా, సందీప్ వారియర్

**టీమ్ డి :** శ్రేయస్ అయ్యార్, అథర్వ తైడే, యశ్‌దుబే, దేవదత్ పడిక్కల్, ఇషాన్ కిషాన్, రికీ బుయ్, సరాంశ్ జైన్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, అదిత్య థాకరే, హర్షిత్ రాణా, తుషార్ దేవ్‌పాండే, ఆకాశ్ సేన్‌గుప్తా, సైకబ్ కుమార్

# ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఫిట్నెస్ పెంచుకోవాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చెక్ అందచేస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 29 ప్రభాతవార్త**

ప్రతిఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఫిట్నెస్ పెంచుకోవాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా వివిధ రకాల క్రీడాకారులకు పోటీలను నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు పాల్గొన్నారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్‌డేలో భాగంగా నిర్వహించిన 5కె రన్ కార్యక్రమంలో గెలిచిన వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో భాగస్వామ్యం కావాలని యోగా, వ్యాయామం ఇతర క్రీడలను ఎంచుకుని ఆరోగ్యం ఫిట్నెస్ సాధించాలన్నారు. అనంతరం మారథాన్ 5కె రెడ్ రన్‌లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన ప్రభుత్వ కళాశాలలో బిఎస్‌సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి.నవీన్, మహిళల విభాగంలో అనంతపురం ప్రభుత్వ కళాశాలలో బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న జి.శిరీష, ట్రాన్స్‌జెండర్ విభాగంలో అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో బిజెడ్‌సి సెకండ్ ఇయర్ చదువుతున్న సత్యలు మొదటి స్థానంలో నిలవగా వారికి 7 రూపాయల చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ అందచేశారు. అదేవిధంగా పురుషుల విభాగంలో రెండవ స్థానంలో నిలిచిన పివికెకె డిగ్రీ కళాశాలకు చెందిన గురురవితేజ, మహిళల విభాగంలో ఎస్‌కు యూనివర్సిటీలో బిటెక్ చదువుతున్న ఆశ్రిఫాషాను, ట్రాన్స్‌జెండర్ విభాగంలో మెహర్‌లు రెండవ స్థానంలో నిలవగా వారికి 4 వేల రూపాయల చొప్పున చెక్కులను అందచేశారు. వివిధ క్రీడల్లో పాల్గొన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ షఫీ, డిఎస్‌డిఓ కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు బాష, క్రీడా దినోత్సవం...



దినోత్సవాన్ని జరుపుకొంటున్న ఉపాధ్యాయులు..

**డి.హీరేహాళ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్, మండలంలోని హెచ్.సిద్దాపురం ఉన్నత పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాద్యాయులు గౌరీశంకర్ అధ్యక్షతన పిఈటి హనుమంతరాయుడు ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ప్రాంగణంలో తెలుగు వ్యవహారిక బాషా పితామహుడు గిడుగు వెంకటరామ మూర్తి జయంతిని సందర్బంగా తెలుగు బాషా దినోత్సవం మరియు క్రీడల పితామహుడు ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్బంగా క్రీడా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానోపాద్యాయులు గౌరీశంకర్ మాట్లాడుతూ తెలుగుబాషకు మకుటంపద్యం కేవలం పండితులకు మాత్రమే అర్థమయ్యేది కవి పండితులు మాట్లాడే బాషకు, సాధారణ ప్రజలు మాట్లాడే బాషకు ఎంతో వ్యత్యాసం ఉండడం వల్ల ఆనాడు గిడుగు రామమూర్తి పంతులు ప్రజలు మాట్లాడే వ్యవహారిక బాషలోనే పుస్తకాలు, గ్రంథాలు, ఉండాలని వ్యవహారిక బాషలోనే విద్య కొనసాగించాలని గ్రాంథిక బాషా వాదులకు వ్యతిరేకంగా పోరాటం చేసి వ్యవహారిక బాష ఉద్యమానికి ఊపిరి పోసి ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఈ వ్యవహారిక బాషకు ఆయన ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన పోరాడిన ఈ వ్యవహారిక తెలుగుబాషను కన్నడిగుడైన శ్రీకృష్ణదేవరాయులు తెలుగుబాష గొప్పతనాన్ని గురించి కీర్తిస్తూ దేశబాషలందు తెలుగు లెస్స అన్నారన్నారు. అలాంటి ఎంతో ప్రాచీనమైన మన తెలుగు బాష ఆంధ్రుల సంపద తెలుగువారి సంస్కృతి అనికొనియాడారు. తమిళులకు కన్నడిగులకు ఉన్న బాషాబిమానం మన తెలుగు ప్రజలకు లేకపోవడం చాలా బాధాకరమని, ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య మాతృబాషలోనే జరగాలని జాతీయ విద్య పరిశోధన మండలి వారి నిబంధనలు ఉన్నప్పటికి ఆంగ్ల వ్యామోహం మీద మనతెలుగుప్రజలు తెలుగుబాషను దూరంచేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బాషకు సమాంతరంగా తెలుగు మీడియం పాఠశాలలు కూడా కొనసాగించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. అలాగే విద్యార్థులకు క్రీడలు వ్యాయామం, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని ధ్యాన్చంద్ హామీ క్రీడకు ప్రపంచంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చి భారతదేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు గడించిన క్రీడాకారుడు ధ్యాన్చంద్ ప్రతి విద్యార్థి కూడా క్రీడల్లో రాణించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ సహాయకులు కాంత రాజు, ఆంగ్లో ఉపాధ్యాయులు రామాంజినేయులు, కన్నడ ఉపాధ్యాయులు హనుమంతరాయప్ప, విశాలాక్షి, రాధాకుమారి, చెన్నవీరస్వామి, విద్యర్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ

**డి.హీరేహాళ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



గ్రంథాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న పి.రమ

డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ గురువారం సందర్శించారు. ఈ సందర్బంగా గ్రంథాలయంలో రికార్డులను పూర్తిగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ పన్ను గురించి కృషి చేయాలని సూచించారు. అలాగే తెలుగు కవి గిడుగు వెంకటరామ మూర్తి జయంతి సందర్బంగా తెలుగు బాషకు ఆయన చేసిన సేవలకు గౌరవించటానికి ఆయన జయంతిని బాషా దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం పి.రమ, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుడైన ప్రవీణ్కుమార్లు మాట్లాడుతూ తెలుగుబాష ప్రాముఖ్యత మరియు తెలుగు బాష గురించి అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు తెలిపారు. ముందుగా గ్రంథాలయంలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని హెచ్.ఉషారాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

**డి.హీరేహాళ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామ సమీపాన వెలసిన మహాలక్ష్మి ఆలయంలో నేడు(శ్రావణమాసం నాల్గవ శుక్రవారం) సందర్బంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహింస్తున్నట్లు ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా శ్రావణమాసం నాల్గవ శుక్రవారం నాడు ఉదయం 6గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయంకాలం 6గంటల వరకు పూజా కార్యక్రమాలు చేపడుతామన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున భక్తాదులు వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని వారు తెలిపారు.

## రోడ్డు ప్రక్కన ఉన్న కంపచెట్లను తొలగించాలని వినతి...

**డి.హీరేహాళ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



ఎంపిడిఓకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మలపనగుడి గ్రామంకు వెళ్ళే దారి పక్కన భారీగా కంప చెట్లు పెరిగాయని, వాటిని వెంటనే తొలగించాలని ఎంపిడిఓ జి.రఘునాథ్కు ఆ గ్రామ వాసి ఎం.సిద్దలింగ గురువారం వినతిపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రక్కన భారీగా పెరిగిన కంపచెట్ల వల్ల మలపనగుడి గ్రామానికి వెళ్ళే ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలుగుతోందన్నారు. అలాగే గ్రామం పక్కన ఉన్న వంక నీరు కూడా గ్రామంలోకి వస్తున్నాయని, వంక పక్కన ఉన్న కంపచెట్లు పెరిగి ఉండడం వల్ల వంక నుంచి వచ్చే నీరు మొత్తం ఉరిలోకి వస్తున్నాయని అందువలన తమరు దయచేసి ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని మలపనగుడి గ్రామస్థుల తరుపున కోరుతున్నామన్నారు.

## పంచాయితీ నిధులతో మౌళిక సధుపాయాలు, సామాజిక న్యాయంపై శిక్షణలో ఏఓ నందకిశోర్

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 29 ప్రభాతవార్త,**



శిక్షణ ముగింపు కార్యక్రమం దృశ్యం

మండంలో ఎంపిడీఓ కార్యాలయ ఏఓగా విధులు నిర్వహిస్తున్న నందకిశోర్ శ్రీ కాళహస్తిలో గ్రామాలలో గ్రామ పంచాయితీఅభివృద్ధి నిధులతో మౌళిక సధుపాయాలు సామాజిక న్యాయం అగ్రామాన్ని షోషల్ సెక్యూర్డ్ విలేజ్గా పరిగణించడంపై మూడురోజుల శిక్షణా ముగించుకోని గ్రామాల అభిశృద్ధి ఎలాచేయాలో శిక్షణ తరగతులు పొందినట్టు తెలిపారు.

## రోడ్డుకు ఇరువైపుల కంపచెట్లను తొలగింపు

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 29 ప్రభాతవార్త,**



కంప చెట్లను జేసీబితో తొలగిస్తున్న తెదేపా నాయకులు

మండలంలోని పాలవెంకటాపురం గ్రామంనుండి గోల్లపల్లి గ్రామంకు వెళ్లే రోడ్డుకు ఇరువైపుల కంపచెట్టు ఎపుగా పెరిగి వాహనదారులకు ఇబ్బందిగావున్న కంపచెట్లను ఎంయల్ఎ అమిలినేని సురేంద్రబాబుగారి అదేశాలమేరకు రోడ్డుకు ఇరువైపులావున్న కంపచెట్లను తెలుగుదేశంపార్టీ మండల కన్వినర్ శ్రీరాములు,పాలవెంకటాపురం తెదేపా కార్యకర్తలు జేసీబితో కంపచెట్లను తొలగించారు.రోడ్డుపక్కనవున్న కంపచెట్లను తొలగించడంలో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**నూతన వధువరులకు కన్వినర్ కానుక**



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న కన్వినర్

అనంతరం కన్వినర్ శ్రీరాములు మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామంలో వివాహవేడుకల్లో పాల్గోని నూతన వధువరులను అశీర్వదించి నూతన వధువరులకు కానుకఅందజేశారు.ఈకార్యక్రమంలో కోడిపల్లినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వేపులపర్తి జిల్లాపరిషత్ పాఠశాలలో ఘనంగా తెలుగుబాషా తినోత్సవం



తెలుగు భాషాపై ప్రదర్శన దృశ్యం

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 29 ప్రభాతవార్త,**
మండలంలోని వేపులపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం తెలుగు బాషా దినోత్సవం సందర్బంగా ప్రాదానోపాధ్యాయుదు రోషన్బాషా అధ్వర్యంలో తెలుగుబాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తెలుగుబాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్బంగా అయనచిత్రఫటానికి పూలమాలవేసిన అనంతరం తెగుగుబాషా వైపుణ్యం ప్రదర్శించివారి చిత్రఫటాల ప్రదర్శన చేశారు.అనంతరం కార్యక్రమంలో విధ్యార్థులకు తెలుగుబాషా గోప్పదనాన్ని విధ్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు పాల్గోన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజి గ్రంథాలయ చైర్మెన్ మోహన్రెడ్డి

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 29 ప్రభాతవార్త,**



వివాహ వేడుకలకు హాజరైన దృశ్యం

మండల కేంద్రంలో వివాహ దేడుకలకు హాజరైన మాజి గ్రంథాలయ చైర్మెన్ యల్యం మోహన్ రెడ్డి మండల యస్సీ సెల్ దేవీపుత్ర కూతురు వివాహ రిసెప్షెన్ కార్యక్రమంకు మండల కన్వినర్ బసవ రాజు, ఎంపిపి కథంచంద్రశేఖర్రెడ్డి,సింగల్విందో అధ్యక్షుడు రామాంజినేయులు,రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్రెడ్డి,మంజునాథ వైసీపి కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గోని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## ఈనెల 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

**రాయదుర్గం రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఈ నెల 31వ తేదీనే(శనివారం) పంపిణీ చేస్తున్నట్లు ఇన్చార్జ్ ఎంపిడిఓ చిక్కన్న గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెలనెల 1వ తేదీన పంపిణీ చేయాల్సి ఉండగా వచ్చేనెల 1వ తేదీ ఆదివారం రావడంతో పండుటాకులకు, వికలాంగులకు, వితంతువులకు తదితరులకు పంపిణీ చేయాల్సిన ఫించన్ను 31వ తేదీ మరియు సెప్టెంబర్ 2వ తేదీ సోమవారం నాడు రెండు రోజుల పాటు అందిస్తామని ఆయన తెలిపారు. లబ్దిదారులు ఎవరూ సచివాలయం వద్ద కానీ, కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేదని, వారి ఇంటి ముందరికే వచ్చి అధికారులు ఫించన్లను పంపిణీ చేస్తారని, ఈ వకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సుగేపల్లివద్ద దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించిన ధర్మతేజ,తెదేపా నాయకలు

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 29 ప్రభాతవార్త,**



కల్వర్టును పరిశీలిస్తున్న ధర్మతేజ,నాయకులు

మండంలోని సుగేపల్లివద్ద వర్షానికి కల్వర్టు దెబ్బతిని వాహనదారులకు ఇబ్బందిగావున్న కల్వర్టును గురువారం ఎంయల్ఎ సురేంద్రబాబు అదేశాల మేరకు మేనల్లుడు ధర్మతేజ పరిశీలించారు. అధిక వర్షాలకు రోడ్డుకల్వర్టుపక్కనవున్న మట్టికోట్టుకుపోయి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని మండల నాయకులు ఎంయల్ఎ దృష్టికి తీసుకుపోవడంతో దెబ్బతిన్న కల్వర్టును గురువారం మండల కన్వినర్ శ్రీరాములు,మాజి ఎంపిపిభర్త వన్నూరుస్వామి,కోనాపురం సర్పంచ్భర్త మల్లికార్జునతదితరులునాయకులతోకలిసి కల్వర్టునుపరిశీలించారు. దెబ్బతిన్న కల్వర్టు పక్కనమట్టిని వేసిప్రత్యన్మయ పనులు చేపట్టనున్నట్టు తెలిపారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

**గుత్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త**
పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మీనాక్షి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తెలుగుతల్లి, గిడుగు వెంకటరామమూర్తి, తదితర వేషదారణలతో అలరించారు. భాషాప్రావీణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గీత,కళ్యాణి, తదితరులుపాల్గొన్నారు. అదేవిధంగా తొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రతాప్రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగుభాష అభివృద్ధికి కృషి చేసిన వెంకటరామమూర్తి గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్గౌడ్, అనిల్కుమార్, తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులు వేషదారణలో వున్న దృశ్యం

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

**హిందూపురం టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రప్ప

పట్టణంలోని బాలాజీ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప మాట్లాడుతూ మనం తెలుగుభాష గురించి తెలుసుకోవాల్సిన విషయాలు ఎన్నోవున్నాయని అందులో భాగంగా పెద్దబాలశిక్ష, సుమతి శతకం పుస్తకాల్లో పద్యాలు నేర్చుకుని మన భాష గురించి అందరూ తెలుసుకోవాలని విద్యార్థులకు తెలియచేశారు. తెలుగుభాషను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంఇ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహం ఊరేగింపు

**హిందూపురం టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

త్రైత సిద్ధాంత ప్రభోదసేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఈ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శేఖర్, మునీంద్ర, కిష్టప్ప, సింధు, మంగళగౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**హిందూపురం టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త**
హిందూపురం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయ. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సూరజ్, ఉమేష్ కుమార్లు హిందూపురం పారిశ్రామిక వాడలోని శ్యాంఫెర్రర్ అలైస్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. పరిశ్రమలో విధులకు వెళ్లేందుకు గౌరిబిదనూరు నుండి కారులో వస్తుండగా సరిహద్దు ప్రాంతంలోని చౌలూరు గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనపై గౌరిబిదనూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడతున్నారు.

## ఘనంగా తెలుగుభాషా, క్రీడాదినోత్సవం

**లేపాక్షి, ఆగస్టు 29 ప్రభాతవార్త**
మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషాదినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషా ఉద్యమకర్త గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వ్యవహారిక భాష ప్రధానఆశయాన్ని వివిరించారు. అదేవిధంగా జాతీయ క్రీడలు ఉద్యమకర్త ధ్యాన్చంద్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు శేషాద్రిశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విశ్వనాథ్బాబు, ఉపాధ్యాయులు గోపిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైన నిఖిత, అనితలకు బహుమతులు అందచేశారు. అనంతరం హాజరైన శేషాద్రిశేఖర్ను ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబు ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## 31న ఫించన్లు పంపిణీ చేయాలి

**లేపాక్షి, ఆగస్టు 29 ప్రభాతవార్త**
సెప్టెంబర్కు సంబంధించి ఫించన్లను ఈ నెల 31వతేదీన పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఒ నరసింహనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 1వతేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31వతేదీనే ఫించన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆదివారం అధికారులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు పంచాయతీకార్యదర్శులు గ్రామాల్లో దండోరావేయించాలని సూచించారు. 31న ఉదయం 5 నుండి పెన్షన్లను పంపిణీ ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందని దండోరా వేయించాలని ఎంపిడిఒ తెలిపారు.

## సబ్సిడీతో ఉలవలు పంపిణీ

**లేపాక్షి, ఆగస్టు 29 ప్రభాతవార్త**
ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కు సంబంధించి వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు వేయని రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. 10 కిలోల సంచి ధర 870 రూపాయలు వుండగా 696 రూపాయల సబ్సిడీ పోను రైతులు 174 రూపాయలు చెల్లించాల్సి వుంటుందన్నారు. ఒకరాకు ఒక బ్యాగు చొప్పున 5 ఎకరాలకు ఐదు బ్యాగులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పంటలు సాగుచేసిన రైతులకు ఉలవలు ఇవ్వడం జరగదన్నారు. 2024 ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేసిన రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది ఈ పంట నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని రైతులు వెంటనే చేయించుకోవాలన్నారు. రాయితీ ఉలవలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలని ఎఒ తెలిపారు.

## రేపు అభయాంజినేయస్వామి రథోత్సవం....

**రాయదుర్గం, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



పట్టణంలోని మొలకాల్మూరు రోడ్డు చెక్పోస్టు వద్ద ఉన్న శ్రీ ఆభయాంజినేయస్వామి 12వ రథోత్సవం రేపు(శనివారం) సాయంకాలం 4గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు కోదండ సత్యనారాయణ మరియు సభ్యులు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు రథంగా హోమం చేపడుతున్నట్లు తెలిపారు. 12వ రథోత్సవం సందర్బంగా ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. గురువారం నుండి సోమవారం వరకు పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శుక్రవారం గణపతి హోమం, మహామంగళహారతి, శనివారం రథోత్సవం, ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు బాషా వేడుకలు, సోమవారం వసంతోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రావణమాసం చివరి శనివారం నాడు ప్రతి సంవత్సరం ఈ రథోత్సవ వేడుకలు చేపడుతామన్నారు. కావున భక్తాదులు, పెద్దలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. రథోత్సవం రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## 31న ఇంటి వద్దనే ఫించన్ల పంపిణీ

**గుత్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త**



కమీషనర్ శ్రీనివాసులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలో ఈ నెల 31న ఇంటి వద్దకే సచివాలయం సిబ్బంది ఫించన్లు అందచేస్తారని లబ్దిదారులు అందుబాటులో వుండాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 4555 మంది లబ్దిదారులకు 2.3 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వారికి ఉదయం నుండే ఫించన్లు అందచేస్తామని కమీషనర్ తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎం,డిప్యూటీ సిఎం ఫోటోల ఆవిష్కరణ

**-వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు-ఎన్జిఓ సంఘాలకు అందజేత**

**కళ్యాణదుర్గం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫోటోలను బహూకరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం ప్రజా వేదిక వద్ద నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు అనందరెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఎమ్మెల్యే అమిలినేని సురే ంద్రబాబు చేతుల మీదుగా విడుదల చేసి, ఎన్జిఓ సంఘానికి, రెవెన్యూ కార్యాలయానికి అందజేసారు. అనంతరం ఎమ్మెల్యే అదేశాలతో లోకేష్ అభిమాన సంఘం నాయకులు స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అర్డిఓ రాణి సుస్మితకు, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పి రవిబాబుకు,స్థానిక శ్రీ విరక్తిగవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జయరామిరెడ్డిలకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫోటోలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్జిఓల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ,ఎన్జిఓ సంఘం నాయకులు కిశోర్కుమార్,డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశులు,స్థానిక ఎన్జిఓ సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి,వైద్యశాఖ సీనియర్ అసిస్టెంట్ సోమశేఖర్, డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు శ్రీధర్కోనంకి,సింగమనేని అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచు నివాసానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే

**శెట్టూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే దంపతులను సత్కరిస్తున్న మాజీ సర్పంచు దంపతులు

శెట్టూరు మండలం మేజర్ పంచాయితీ మాజీ సర్పంచు బొమ్మజీ రమేష్ ఆహ్వానం మేరకు రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి దంపతులు, గురువారం మాజీ సర్పంచు నివాసానికి విచ్చేశారు. అనివార్య కారణాల వల్ల గృహ ప్రవేశానికి హాజరు కాలేకపోయామని, దంపతులకు చిరుకానుక అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచు దంపతులు మొదటిసారి తమ నివాసానికి విచ్చేసిన సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి దంపతులకు ఘనంగా సత్కరించారు.

## పంట కోత శిక్షణ కార్యక్రమం

**బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ఏఎస్ఓ మమత మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో విఆర్ఓలు, వ్యవసాయ సిబ్బంది పంట కోట ప్రయోగ శిక్షణ కార్యక్రమాన్ని ఏఎస్ఓ మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ మమత మాట్లాడుతూ.. గ్రామాల్లో ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలను సర్వేల ద్వారా పొలాలకు వెళ్లి పంట నమోదు కార్యక్రమాన్ని చేసుకుని ఫోన్ నెంబర్ను సబ్మిట్ చేసుకోవాలని తెలిపారు. అందులో భాగంగా కౌలు రైతులకు సంబంధించిన పంట పొలాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని వ్యవసాయ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్ ఫీరా, వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం

**బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త**



రన్నింగ్ రేస్లో పాల్గొన్న విద్యార్థులు

బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాలను ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ రుద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి దంపతులకు, హాకీ క్రీడాకారులు మేజర్ ధ్యాన్చంద్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వ్యాసరచన పోటీలను నిర్వహించిన గెలుపొందిన వారికి బహుమతులు అంజదేశారు. క్రీడా దినోత్సవంలో బాలలకు 2కి.మీ, బాలికలకు 1కి.మీ రన్నింగ్రేస్ను ప్రారంభి గెలిచినవ ఆరికి బహుమతులు సైతం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



గిడుగు రామ్మూర్తి, ధ్యాన్చంద్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## తండ్రిని హత్య చేసిన తల్లి కొడుకు అరెస్టు.. రిమాండ్

**బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త**




ముద్దాయిలను అరెస్టు చేసిన దృశ్యం

మండల కేంద్రంలో ఉరవకొండ నియోజకవర్గం సిఐ ప్రవీణ్కుమార్, ఎస్ఐ శివ ఆధ్వర్యంలో బుధవారం హత్య చేసిన తల్లి కొడుకును గుండ్లపల్లి క్రాసింగ్ వద్ద అరెస్టు చేసి రాయదుర్గం సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ.. మంగళవారం మారెమ్మ జాతరలో తిప్పేస్వామి నాయక్ మద్యం సేవించి భార్యను మద్యానికి డబ్బులు ఇవ్వాల్సిందిగా టార్చర్ చేయడంతో కొడుకు రాజశేఖర్నాయక్ తాగిన మైకంలో తన తండ్రి గొంతు నులిపి హత్య చేశారని తెలిపారు. అనంతరం చనిపోయిన తిప్పేస్వామి నాయక్, అధిక అప్పులు చేయడం వల్ల కొడుకు జులాయిగా తిరగడం వల్ల అప్పులు కట్టుకోలేక హత్య చేశారని, వీరినిఅరెస్టు చేసి సబ్ జైలుకు తరలించారు. ఏఎస్ఐలు రామదాసు, కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

03ATP29_03ATP29.qxd 29-08-2024 PM 10:47 Page 1



# ఆచార్య సుధాకర్‌బాబుకు తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం



ఆచార్య సుధాకర్‌బాబు

అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత రసాయన శాస్త్ర విభాగపు ఆచార్యులు, మాజీ కుల సచివులు, మాజీ పాలక మండలి సభ్యులు ఆచార్య సుధాకర్‌బాబుకు తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారం లభించింది. రసాయన శాస్త్ర బోధన, పరిశోధనలో దాదాపు 25 సంవత్సరాలు విస్తృత సేవలందించి, వివిధ స్థాయిల్లో జాతీయ స్థాయి అవార్డులు అందుకొని, సంగీత సాహిత్యవేత్తగా, గాయకుడిగా, సామాజిక సేవారంగానికి విశేష కృషి చేస్తూ, సాంస్కృతిక కళారంగ అభివృద్ధికి కృషి చేసి సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మండలి లక్ష్మణబాబు ప్రకటించినట్లుగా ఆచార్య కె.సుధాకర్‌బాబు తెలియజేశారు. కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులు, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 15వ తేదిన విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. వివిధ సాంస్కృతిక కళా రంగాల్లో గౌరవ సభ్యుడిగా సేవలందిస్తూ, రచయితగా, గాయకుడిగా, విద్యా రంగంతోపాటు సాహితీ సామాజిక సేవా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు జాతీయ నంది పురస్కారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశ్వారు. తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారానికి ఎంపిక చేసినందుకు ఆ సంస్థ ఆచార్య సుధాకర్‌బాబు కృతజ్ఞతలు తెలియ జేశ్వారు. ఈ పుర స్కార కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన విద్యా వేత్తలు, సాహితీ వేత్తలు, కళాకారులు, వివిధ రంగాల్లో కృషి చేసిన ఆంధ్రరాష్ట్ర ప్రతినిధులు పాల్గొం టున్నారు.

# శ్రీ సత్యసాయి శ్రీరామ్‌రెడ్డి కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

## - సెప్టెంబర్ 5న కార్మికుల నిరవధిక సమ్మెకు ప్రజా కార్మిక సంఘాలు మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు ఓబులు

అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్ ఈఎస్‌ఐ బకాయిలు తక్షణమే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, తాగునీటి కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సెప్టెంబర్ 5 నుండి చేపడుతున్న నిరవదిక సమ్మెకు సంఘీభావం జెవివి జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, జిల్లాప్రధాన కార్య దర్శి ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి యేసురత్నం, ఏఐటియుసి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వికె కృష్ణుడు, ఏపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఏపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల రంగయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి టి.గోపాల్, మున్సిపల్ ఉద్యోగులు కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, పట్టణ పౌర సంఘాల ఐక్య వేదిక నాయకులు శ్రీనివాసులు, తదితరులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన శ్రీ సత్య సాయి శ్రీరామ్‌రెడ్డి తాగునీటి పథకాలు పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అయితే రోజురోజుకు ఈ పథకాలకు నిధులు కేటాయింపులు కోతలు విధిస్తున్నారని, కార్మికుల కుదింపు కూడా చోటు చేసు కుంటున్నాయని తెలిపారు. పైగా పని చేసిన కార్మికులకు నెలలు తరబడి వేత నాలు చెల్లించకుండా ప్రభుత్వాలు జాప్యం చేయడం అన్యాయంగా ఉంద న్నారు. గత ప్రభుత్వంలో మూడు నెలలకు ఒకసారి రోడ్లెక్కి వేతనాల కోసం ఆందోళనలు చేయాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రస విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌లు తాగునీటి పథకాలను పటిష్టంగా అమలు చేస్తా మని చెప్పడం స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే కార్మికులకు తక్షణమే ప్రయత్నాలు చెల్లించాలని కోరారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక రంగానికి తీవ్ర అన్యాయం చేస్తుందని, ప్రపంచీకరణ విధానాలను అమలు చేసి యాజమాన్లకు అనుకూలంగా చట్టాలు చేస్తుందని విమర్శిం చారు. లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికులను దోపిడికి గురి చేస్తు ందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అతివేగంగా అమలు చేసి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం కోల్పోయింది అన్నారు. ఎన్డీయే కూటమిలో ఉన్న టిడిపి కూట మి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం, కార్మికులు రైతులు శ్రామికుల కోసం నిలబ డాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలను వీడనా డాలని కోరారు. తాగునీటి మోటార్లకు మీటర్లు బిగించే విధానం ఉపసం హరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకట నారా యణ, మున్సిపల్ ఉద్యోగులు కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటి ఎం నాగరాజు, ఏదిస్వామి, ఆదినారాయణ, భగత్ సింగ్ ఆటో యూనియన్ ఎన్టీఆర్ శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం, కార్మి కుల యూనియన్ నాయకులు శ్రీనివాసులు, తిప్పేస్వామి, ఎర్రిస్వామి, నరేష్, ప్రభాకర్, మధు, సోమశేఖర్, ప్రసాద్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# జైల్లో ఉన్న ఖైదీలపై ఉన్న ప్రేమ ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులపై లేదా..?

## - ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు



రిలే దీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

ప్రభుత్వ బిసి ఎస్సీ, ఎస్టీ గురుకుల కెజిబివి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అనంతపురం నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఈ దీక్షలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు పాల్గొన్నారు. దీక్షలో కూర్చున్న వారికి పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్స న్‌బాబు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రమణయ్య సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో గత నెల రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్లను సందర్శన కార్యక్రమం చేసి ఆగస్టు 6వ తేదిన అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించి జిల్లాలో హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ నెలరోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం గానీ జిల్లా అధికారులు కానీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. జైల్లో ఉంటున్న ఖైదీలకు నాణ్యమైన ఆహారం దొరుకుతా ఉంది కానీ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చి దిద్దే హాస్టల్ విద్యార్థులకు నా ణ్యమైన ఆహారం లభించడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఆఫీస్ బేరర్స్ సాయిస్వరూప నరసింహయాదవ్, వెంకట్ నాయక్ ఆంజినేయులు, వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యులు మంజునాథ్, త్రివేణి, చందు వినోద్, నవీన్, హరుణ్, రషీద్, శశి, అఖిల్ తారక్ లెనిన్ రాజు, జిల్లాలోని ఎనిమిది నియోజక వర్గాల నుంచి విద్యార్థులు ఈ దీక్షలో పాల్గొన్నారు.

# కలకత్తా మెడికల్ లేడీ డాక్టర్‌కు కొవ్వొత్తులతో నివాళి




నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కూడేరు, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్టీ, ఎస్సీ, బిసి, హాస్టళ్లలో ఆవరణలో హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్‌నాయక్‌తో విద్యార్థులతో కలిసి మెడికల్ విద్యార్థిని చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. బి.మోహన్‌నాయక్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా ఆర్‌బికర్ మెడికల్ మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న లేడీ డాక్టరును దారుణంగా అత్యాచారం హత్య చేసిన సంఘటన యావత్తు జాతిని నివ్వెరపోయిందని మహిళలు బయటకువెళ్లి చదువుకోవాలంటే భద్రత కారణమైందని సాక్షాత్తు ఉన్నత విద్య నభ్యసిస్తున్న మెడికల్ విద్యార్థినిపై ఇలాంటి సంఘటన జరిగింది హేయమైన చర్య అని స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాలు అవుతున్నా ఇలాంటి అనాగరిక చర్యలు జరగడం సిగ్గు చేటని మనదేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఇతర దేశాలతో పోటీ పడుతున్నామని కంప్యూటర్ హైటెక్ పరిపాలన అంటూ గొప్పలు చె ప్పుకుంటున్న మన నాయకులు మహిళలపై అత్యాచారాలు, హత్యలు నివారించడంపై దృష్టి పెట్టలేక పోతున్నారని మన దేశానికి వైద్యం, విద్య రెండు కళ్లు లాంటివని ఈ రెండు లేక పోతే దేశం అంతా చీకటి అవుతుందని ఇప్పటికైనా తెలుసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యం, విద్యపై న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైద్యం అందక పోతే ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని వైద్యంపై చాలా జాగ్రత్తగా తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి రమేష్ వర్మ భాస్కర్ విజయ్‌కుమార్ శ్రీనివాస్ అంజి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో మలేరియా, డెంగీ దూరం - జిల్లా మలేరియా అధికారి



సుఖ్‌దేవ్ నగర్‌లో సూచనలు అందిస్తునన జిల్లా మలేరియా అధికారి

అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురంరూరల్ మండలంలోని ఏ.నారాయణపురం గ్రామ పంచాయితీ పరిధిలో సుఖ్‌దేవ్ నగర్‌లో మలేరియా అధికారి గురువారం ఆకస్మిక పర్యటన నిర్వహించి అక్కడ ప్రజలకు తమ ఇంటిని, ఇంటి చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు వృద్ధి చెందకుండా మలేరియా, డెంగ్యూ, చికెగున్య వంటి జబ్బులు రాకుండా నివారించవచ్చునని అన్నారు. ఆయన సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ తమ ఇంటి పరిసరాలలో దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటిలో నీరు నిల్వ చేసుకునే కంటైనర్లను వారానికి ఒకసారి తప్పనిసరిగా పరిశుభ్ర పరుచుకొని దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వలపై తప్పనిసరిగా సరి అయిన మూతలు ఉంచుకోవాలని అప్పుడే దోమలు గుడ్లు పెట్టకుండా నివారి ంచగలుగుతామని అన్నారు. జ్వరం ఉన్న వారిని గుర్తించి రక్త నమూనాలు సేకరించి ల్యా బ్‌కు పంపించాలని హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సబ్ యూనిట్ సూపర్‌వైజర్లు నూరు బాషా, శ్రీధర్ మూర్తి, కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీరాములు, సూపర్‌వైజర్ లక్ష్మన్న, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వాణి పాల్గొన్నారు.

# తెలుగుకి వెలుగులు నింపిన గిడుగు



గిడుగు రామ్మూర్తికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త బ్యూరో

గిడుగు రామ్మూర్తి పంతులు తన జీవిత కాలం తెలుగు భాష కోసం కృషి చేసిన వ్యవహారిక బాషా ఉద్యమ పితామహుడు, పండితులకే పరిమితమైన తెలుగు భాషని పామరులకు కూడా చేరువ చేసిన గొప్ప మహనీయుడు, సవర భాషా కోసం అనేక నిఘంటువు రచించి తెలుగు భాష ఔనత్యం కోసం నిరంతరం శ్రమించిన గొప్ప మహనీయుడని వక్తలు కొనియాడారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్‌లో సాహిత్య పీఠం ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అకడమిక్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ నానీల నాగేంద్ర ప్రసంగిస్తూ తెలుగు భాషా గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఉత్తమ ప్రత్యుత్తరాలు తెలుగులోనే సాగాలని తెలియ జేశారు. జాషువా సాహిత్య పీఠం కార్య దర్శి పూజారి ఈరన్న ప్రసంగిస్తూ గిడుగు రామ్మూర్తి పంతులు సవర భాష అక్షర బ్రహ్మగా ప్రసిద్ధి చెందారు. ఒకవైపు వ్యవ హారిక భాష ఉద్యమాన్ని కొనసాగిస్తూనే బాషావేత్తగా, మానవతా వాదిగా గిడుగు రామ్మూర్తి పంతులు నిలిచారన్నారు. కార్య క్రమంలో విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, సిఎన్.శ్రీనివాసులు, సి.రమేష్, సాయి తదితరులు గిడుగు రామూర్తి పంతులు తెలుగు భాష ఔనత్యం కోసం గిడుగు శ్రమించిన విధానాన్ని కొనియాడారు.

# నేడు సమగ్ర శిక్షలో దరఖాస్తుల పరిశీలన - ఏపిసి నాగరాజు వెల్లడి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

సమగ్ర శిక్షలో ఖాళీగా ఉన్న సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రప్రకియను శుక్రవారం సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఏపిసి నాగరాజు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత నెలాఖరులో సెక్టోరియల్ (ఎఎంఓ, జిసిడిఓ) అసిస్టెంట్ సెక్టోరియల్స్ (అసిస్టెంట్ ఏఎంఓ కన్నడ అసిస్టెంట్, ఏఎంఓ జనరల్, అసిస్టెంట్ అలెస్కో, అసిస్టెంట్ సిఎంఓ, అసిస్టెంట్ ఐఈడి) పోస్టులు ఖాళీ అయ్యాయి. ఈ ఖాళీ పోస్టులు భర్తీకి గత నెలాఖరులో నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. గడువులోపు 110 దరఖాస్తులు వచ్చాయని, అయితే దాదాపు 10 రోజులు ఈ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ నుంచి అనుమతి రావడంతో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు అభ్యర్థులు ఎస్ఆర్ విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలని అధికారులు సమాచారం తెలియజేశారు.

# గురుకులాల్లో అదనపు సీట్లకు ఆమోదం - కన్వీనర్ అంగడి మురళీకృష్ణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని 8 ఆంధ్ర ప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాలు/ అంబేద్కర్ గురుకులాలలో 5 నుంచి 8వ తరగతులలో సెక్షన్‌కు 05 చొప్పున తరగతికి 90 మించకుండా 183 అదనపు సీట్లకు, ఎపిఎస్‌డబ్ల్యూఆర్‌ఇఐ సొసైటీ సెక్రెటరీ ఆమోదం తెలిపినట్లు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ ఎ.ము రళీ కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు.

5వ తరగతి అదనపు సీట్లను బిఆర్ఎజిసిఇటి-2024లోని మెరిట్ విద్యార్థులతో భర్తీ చేస్తామ న్నారు. 6 నుంచి 8వ తరగతి అదనపు సీట్లను ప్రవేశ పరీక్ష నిర్వహించి, ఆ పరీక్షలోని మెరిట్ విద్యా ర్థులతో అదనపు సీట్లు భర్తీ చేస్తామన్నారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాలలో 5 నుంచి 8వ తరగతులకు కూడా అదనపు సీట్ల కోసం జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదం లభించిన వెంటనే అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాలలో 6 నుంచి 8వ తరగతి అదనపు సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించి అదనపు సీట్లను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. సీట్ల కేటాయింపు మెరిట్ ఆధారంగా జరుగుతుందని, కాబట్టే ఎటువంటి ఇతర మధ్య వర్తులను ఆశ్రయించవద్దని, ప్రతి విషయాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజే స్తామన్నారు. ఏ పాఠశాలకు సంబంది ంచిన ఖాళీ సీట్ల వివరాలు ఆ పాఠశాలల నోటీస్ బోర్డు, డిసిఓ కార్యాలయ బోర్డులో అందుబాటులో ఉంచామన్నారు. ఏదేని సందేహాలకు దగ్గరలోని అంబేద్కర్ గురుకులం లేదా డిసిఓ కార్యాలయంలో తెలుసుకోవాలన్నారు. అదనపు సీట్లు పొందిన వారికి ఏ విధమైన బదిలీలు జరుగవన్నారు.

# సొంత నిధులతో ఆర్ఓ ప్లాంట్ జనరేటర్‌ను మరమ్మత్తులు చేయించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




ఆర్ఓ ప్లాంట్ జనరే టర్ రిపేరీ చేస్తున్న దృశ్యం




జనరేటర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

శింగనమల, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని నెలలుగా మూలన పడిన జనరేటర్, ఆర్ఓ పాల ంట్ పని చేయడం లేదని విద్యుత్ కోతలతో పేషంట్లు, ఆసుపత్రి సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మెడికల్ ఆఫీసర్ డా.ప్రవీణ్‌కుమార్ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని తన సొంత నిధులతో జనరేటర్, ఆర్ఓ ప్లాంట్‌ను మరమ్మత్తు చేయించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించినందుకు రోగులు, గ్రామస్తులు ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. గురువారం డా.ప్రవీణ్‌కుమార్ జనరేటర్‌ను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వెంకటేష్, బోయ సత్యనారాయణ, మాసుల్ చంద్రమోహన్, కురాకు రాముడు, బండి వెంకట నారాయణ, ముంతా వెంకటేష్, ఆదినారా యణ, సురేష్ యాదవ్, రాజబాబు, ఇస్మా యిల్, ఆర్ మ్ జీలాన్, మహేష్ యాదవ్, నరసింహ, ముంతా గంగరాజు, విజయ్, మాసుల ప్రకాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ బాషలందు తెలుగుభాష లెస్స - శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి



గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

పామిడి, ఆగస్టు 29 ప్రభాతవార్త

దేశ బాషలందు తెలుగుభాష లెస్స అని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగుభాష దినోత్సవాన్ని పురష్కరించుకుని సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి తెలుగు వ్యవహారిక బాష పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులు, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీఈఓ సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రాంధిక భాషగా ఉన్న తెలుగును సరళం చేసి వ్యవహారిక తెలుగు బాషలో గల అందాన్ని ఆనం దాన్ని రమ్యతను తెలుగు జాతికి తెలియజేసిన గిడుగు రామ్మూర్తి పంతులు మహోన్నతుడు అని కొనియాడారు. తెలుగు అనేది మన మాతృబాష అని ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా తెలుగు బాషను మాట్లాడటం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తెలుగు బాషాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ పాండిత్యం, సాహిత్యం, సాంస్కృతికతను వింటూ ఆనందించేందుకు అలనాడు శ్రీకృష్ణదేవరాయలు అష్టదిక్కాదిక కవులను నియమించుకున్నారని తెలిపారు. కవి వేమన, గుర్రం జాషు వా, కందుకూరి వీరేశలింగం పంతులు, చౌడప్ప అందించిన సేవలు మరువలే నివని అన్నారు. క్రీడల ద్వార ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, శరీర దృడత్వం, ప్రశాంతత కలుగుతాయని తెలియజేస్తూ ప్రతివిద్యార్థి హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యతో పాటు క్రీడల్లోనూ రానించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకాలు, కవితలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమం లో పాఠ శాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇంటికి పరిటాల శ్రీరామ్



బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులతో పరిటాల శ్రీరామ్

శింగనమల, ఆగస్టు 29 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాసానికి గురువారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ విచ్చేసిన సందర్భంగా బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు వారికి ఆప్యాయంగా ఆహ్వానించారు. సెప్టెంబర్ నెల 3న నసనకోట ముత్యాలమ్మ అమ్మ వారి సమక్షంలో పరిటాల శ్రీరామ్ ఏర్పాటు చేసే విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించారు.

# క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

## - ఘనంగా ముగిసిన నేషనల్ స్పోర్ట్స్ డే




స్పోర్ట్స్‌డే ముగింపు సందర్భంగా సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజ్‌లో నేషనల్ స్పోర్ట్స్ డే ఉత్సవాలు గురువారం ఘన ంగా ముగిశాయి. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని 27 నుంచి 29 వరకు జరిగాయి. ఈ మూ డు రోజుల పాటు స్పోర్ట్స్ పిడి ప్రసాద్ పర్యవేక్షణలో విద్యా ర్థులు, బోధనేతర సిబ్బంది, వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్ వంటి వివిధ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్, ప్రెసిడెంట్ పి.వి. రమణరెడ్డి, కార్యదర్శి పి ఎల్ ఎన్‌రెడ్డితోపాటు ట్రస్ట్ సభ్యులు ఎర్రిస్వామి, బోధనా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, DHARMAVARAPU BALAJI (old name), R/o D.No:5-66, OC Colony, Near Paritala House, Venkatapuram Village, Ramagiri Mandal, Sri Sathya Sai District, A.P., have changed my name as **DHARMAVARAPU BALAJI SUBRAMANYAM** (New Name) S/o DHARMAVARAPU KONDANNA.

## శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం వేడుక లను ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఆ యన విద్యార్థులకు తెలుగు భా ష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తెలుగు భాష మనవాడుక భాష దేశభాష లందు తెలుగు లెస్స అని మనం దరికీ తెలుసు. తెలుగు భాష ఉద్య మానికి ఆధ్య లు బహు ముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి పంతులు ఈయన తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ కావడానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, ఏఓ గోపాల్, డీన్లు అప్పల నాయుడు, సిరాజుద్దీన్, ఇన్‌చార్జులు నీరజ, భారతి, మంజుల విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
I.A. NO: 461/2022, in O.S.NO: 18/2014
Between:
Shaik Azeez & Others ... **Petitioners/Plaintiffs**
and
Shaik Mohammad Ali & others .. **Respondents/Defendants**

**NOTICE TO RESPONDENTS/ DEFENDANTS NO: 5,6,7,8,9 &10**

To,
**R5:** Rabiya Bee, W/o Late Fakruddin, aged 64 years, Muslim, R/o Buddappa Nagar, Ananthapuramu.
**R6:** Zileha Bee, W/o B.Bashu, aged 50 years, Muslim, R/o Near Sangamesh Nagar, 100 feet Road, Ananthapuramu.
**R7:** Shasha Bee, W/o Khaleel, aged 48 years, Muslim, R/o Vadugulu Village, Rajampeta Taluka, YSR Kadapa District,
**R8:** Jaibunnisa Begum, W/o Late Rahim Saheb
**R9:** S.Roshan, S/o Late Rahim Saheb
**R10:** S.Md. Riyaz, S/o Late Rahim Saheb
8 to 10 are muslims, R/o D.No. 19-3-382-8, Bhavani Nagar, Ananthapuramu.

పై దావాలోని 5,6,7,8,9,10వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 06-09-2024వ తేదీ నాడు వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10.30 గంIIలకు మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**DESAI SUBRAMANYAM**
Advocate, Ananthapuramu.
Cell: 9704672958

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
I.A. NO: 389/2022, in O.S.NO: 18/2014
Between:
Shaik Azeez & Others ... **Petitioners/Plaintiffs**
and
Shaik Mohammad Ali & others .. **Respondents/Defendants**

**NOTICE TO RESPONDENTS/ DEFENDANTS NO: 5,6,7,8,9 &10**

To,
**R5:** Rabiya Bee, W/o Late Fakruddin, aged 64 years, Muslim, R/o Buddappa Nagar, Ananthapuramu.
**R6:** Zileha Bee, W/o B.Bashu, aged 50 years, Muslim, R/o Near Sangamesh Nagar, 100 feet Road, Ananthapuramu.
**R7:** Shasha Bee, W/o Khaleel, aged 48 years, Muslim, R/o Vadugulu Village, Rajampeta Taluka, YSR Kadapa District,
**R8:** Jaibunnisa Begum, W/o Late Rahim Saheb
**R9:** S.Roshan, S/o Late Rahim Saheb
**R10:** S.Md. Riyaz, S/o Late Rahim Saheb
8 to 10 are muslims, R/o D.No. 19-3-382-8, Bhavani Nagar, Ananthapuramu.

పై దావాలోని 5,6,7,8,9,10వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 06-09-2024వ తేదీ నాడు వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10.30 గంIIలకు మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**DESAI SUBRAMANYAM**
Advocate, Ananthapuramu.
Cell: 9704672958

# నేత్రదానం చేసి చూపు లేని వారికి వెలుగును ప్రసాదించండి - కంటి చికిత్స వైద్యులు ప్రసాద్



మాట్లాడుతున్న డాక్టర్ ప్రసాద్

శింగనమల, ఆగస్టు 29 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేసి కంటి చూపు లేనివారికి వెలుగులు ప్రసాదిం చా లని కంటి చికిత్స వైద్యులు డాక్టర్ ప్రసాద్ తెలిపారు. గురు వారం మండల పరిధిలోని పెర వలి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అడల్‌సెన్స్ ఫ్రెండ్లీ హెల్త్ క్లీనిక్, రాష్ట్రీయ కిషోర స్వస్థ కార్యక్ర మాన్ని నిర్వహించి కిషోర విద్యార్థులకు వయస్సులో కలిగే ఆరోగ్య సమస్యలు గురించి డాక్టర్ శంకర్ నాయక్ తెలి యజేశారు. అనంతరం అనిమియా నివారణకు విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ నేత్రదాన పక్షోత్స వాలను నిర్వ హించారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ.. నేత్రదా నానికి ప్రజల్లో అవగాహన కల్పించి ఒప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అశ్వర్థ, హెల్త్ ప్రొవైడర్స్ అనుష, జ్యోతి, ఎఎన్ఎం ఆశాబి, ప్రధా నోపాధ్యాయులు సోమశే ఖర్, ఆశా కార్యకర్తలు లక్ష్మిదేవి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి వైకాపా అండగా..

## - వైసీపీ పార్టీ అధినేత వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రూ.5లక్షల ఆర్థిక సాయం - తనవంతుగా లక్ష రూపాయలు ఆర్థికసాయం అందించిన ఆలూరు



చెక్కును అందజేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి



ఎరికలయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 29 ప్రభాతవార్త

టిడిపి కార్యకర్తలో గత నెల జూన్ 27వ తేది మృతి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు ఎరికలయ్య కుటుంబానికి వైఎస్ఆర్‌సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.5 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని పుట్లూరు మండలం కోమటికుంట్ల గ్రామంలో మృతుని కుటుంబానికి పార్టీ నుంచి వచ్చిన 5 లక్షల చెక్కును తన వంతు సమాయంగా లక్షను జిల్లా వైఎస్‌సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. వైకాపా ఆవిర్భావం నుంచి ఎరికలయ్య పార్టీ కోసం చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలందరికీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాఘవరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి..... ఎమ్మెల్యే కాలవ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ



గదులను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:
విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ అలవరుచుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. గురువారం 74ఉడేగోళం సమీపంలో కేటీఎస్ డిగ్రీ కళాశాలలో అధనపు తరగతుల గదులను ప్రారంభించారు. సర్పంచ్ దుర్గమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథులుగా హాజరై కళాశాలను పరిశీలించి, అక్కడే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఆర్‌యూఎస్‌ఏ నిధులతో దాదాపు రూ.కోటి 40లక్షలు వెచ్చించి నిర్మించిన ఐదు తరగతి గదులను రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనం తరం సభను ఉద్దేవించి ఆయన మాట్లాడుతూ ఈ కళాశాల ప్రారం భంలో నేను ఎంపి నిధుల క్రింద పాఠశాల గదులు నిర్మించానని, దాదాపు 35 సంవత్సరాలుగా కళాశాలను అభివృద్ధి చేస్తూ వచ్చానని, కళాశాల అభివృ ద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తాన న్నారు. పాఠశాల ప్రహరిగోడ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి నా దృష్టికి తీసుకు రావడం జరిగిందని మరియు లైబ్రేరీ గదులు కావాలని అడగడం జరిగిందని, ఈ విషయం నేను పైస్థాయికి తీసుకువెళ్లి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడుతానని, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ బాబు ఈ శాఖకు మంత్రికావడం మనకు చాలా సంతోషదాయకమని, ఆయన దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. నా వంతు సహాయం నేను చేస్తానని విద్యా ర్థులు పాఠశాల అధ్యాపకులు బోధించే పాఠాలను శ్రద్దగా విని ఉన్నతస్థాయికి ఎదగాలని, రాష్ట్రస్థాయిలోను, దేశ స్థాయిలో పేరుపొందాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. తెలుగు బాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు గారిని స్మరించుకోవాలని, ఆయన జన్మదినం సందర్భంగా ఈ మాతృబాషా దినోత్సవంను ఈ రోజు జరుపుకొ ంటు న్నామని, రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత అక్కడ ప్రజాకవి కాలోజి జన్మదినాన్ని తెలంగాణ ప్రజలు జరుపుకొం టున్నారని, కొన్ని కుటుంబాలకు, లేదా కొంత మంది విద్యావంతులకు పరిమి తమైన బాషని, సామాన్యుడి చెంతకు తీసుకు వచ్చిన మహోన్నతమైన వ్యక్తుల్లో గిడుగు రామ్మూర్తిపంతులు ఒక్కరని ఆయన కొనియాడారు. రాను రాను తెలుగు బాషా అంతరించి పోతుందని, ఆంగ్ల బాషమైన మగ్గుచూపు తున్నారని, ఇలా ఉంటే తెలుగు బాష మాట్లాడేవారే కరువైపోతారని, విద్యా ర్థులందరూ తెలుగు బాషపై శ్రద్ద ఉంచి తెలుగు మాట్లాడి కాపాడుకోవాలన్నారు. ప్రపంచం మెచ్చేవిధంగా తెలుగు బాషను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి నేతృత్వంలో అద్భుతంగా అభివృద్ధి చెంతుందనే ఆనంద పడే విధంగా కొత్తఊపిరిని తీసుకువస్తా న్నారు. మేజర్ జాన్‌చంద్ జయంతి సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్‌డేను జరుపుకుంటున్నామని, జాతీ య క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారు లందరికీ శుబాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఎన్‌సిసి కోఆర్డీనేటర్ జక్కా కిషోర్, తెలుగు పండిట్ కె.లక్ష్మీ నారాయణ, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎం.ఆర్ఎఫ్ హనుమంతు, కళాశాల అభివృద్ధి కమిటి అద్యక్షులు బసవరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు టంకశాల హనుమంతు, పట్టణాద్యక్షుడు రాజు, జడ్పిటిసి హొన్నే మల్లికార్జున, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ బండి భారతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు నిర్మాణాలకు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

### - కళ్యాణదుర్గం ప్రాంతంలో సాగునీరు, తాగునీరు, రహదారుల నిర్మాణాలకు సహకరించండి
### - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కలెక్టర్‌కు విజ్ఞప్తి

కళ్యాణదుర్గం, అగస్టు 29 ప్రభాతవార్త
జిల్లాలోనే వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సాగునీరు, తాగునీరు, రహదారు నిర్మాణాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అవస రమైన చర్యలు తీసుకోవాలని, అలాగే తిమ్మసముద్రం వద్ద ఎపిఐఐసి అధీనంలో ఉన్న భూముల్లో గ్రామీణ యువతకు ఉపాది, ఉద్యోగావకాశాలు కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. గురువారం కళ్యాణదుర్గం వచ్చిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను స్థానిక అర్‌డిఓ కార్యాలయంలో కలుసుకుని పలు అంశాలపై చర్చలు జరిపారు. ప్రధానంగా కరువు పీడిత కళ్యాణదుర్గం ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు శాశ్విత కరువు నివారణలో భాగంగా బి.టి.పి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకానికి భూ సంబంధమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అంతేకాకుండా నియోజకవర్గంలో చాలా గ్రామీణ రహదారులు ఛిద్రమైన పరిస్థితుల్లో ఉన్నాయని, చాలా గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువ చ్చారు. అలాగే ప్రజారోగ్యాన్ని కాపాడుకునేలాగా పారి శుద్యాన్ని పరిరక్షిం చేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్ర మంలో డిఎస్‌పి రవిబాబు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌తో చర్చలు జరుపుతున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

## రైతుకు పెన్షన్ విధానం అమలు చేయాలి

### - భారతీయ కిసాన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి

హిందూపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త
ప్రజలకు అన్నం పెట్టే రైతుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ అందించే విధానాన్ని అమల్లోకి తీసుకరావాలని భారతీయ కిసాన్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు దాళవాటం సోమశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్మిక, రైతు, రాజకీయ నాయకుడిగా పెనుకొండ, హిందూపురం నియోజకవర్గ ప్రాంతాల్లో గుర్తింపు పొందిన సోమశేఖర్‌రెడ్డిని ప్రతిష్టాత్మకమైన యూనియన్ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపిక చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రొద్దం మండలం శేషాపురం గ్రామంలో 1964లో రామాంజనమ్మ, డిసి అంజనరెడ్డి దంపతులకు జన్మించారు. పెనుకొండలో మెట్రిక్యులేషన్ చదువు పూర్తి చేసుకుని బెంగుళూరులో ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో ఉద్యోగంలో చేరారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులకు యాజమాన్యం చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు.
30 ఏళ్ల కిందటే ఏఐటియుసి ఏర్పాటు చేసి కార్మికుల హక్కులను సాధించి సమర్థవంతమైన ట్రేడ్ యూనియన్ లీడర్‌గా పేరొం దారు. తదుపరి ఎన్‌టి రామారావు, పరిటాల రవి స్పూర్తితో తెలుగు దేశం పార్టీలో చేరి క్రియాశీలక రాజకీయాల్లో ప్రవేశించారు. రొద్దం మండ లంతో పాటు స్వగ్రామం శేషాపురం కలిపి తదితర ప్రాంతాల్లో స్థానిక సమ స్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ కృషి చేశారు. ప్రజల ఇబ్బంది తెలుసుకుని చౌకధాన్యం డిపోను అందు బాటులోకి తెచ్చారు. అనంతరం వైసిపిలో చేరి హిందూపురం రియల్ ఎస్టే ట్స్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృ షి చేసి మన్ననలు పొందారు. తాజాగా భార తీయ కిసాన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమి తులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ ఒక రైతు గా తనకు కూడా రైతు కష్టాలు తెలుసని అందుకే రాష్ట్ర అధ్యక్ష పదవి తీసుకోవడం జరిగిందన్నారు. ఎండనక వాననక కాయకష్టం చేసి పంటను పండించే రైతుకు ఇప్పటికైనా ప్రభుత్వాలు పెన్షన్ అందించే బృహత్ ఆలో చన చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రధానంగా రాయలసీమలో వేరుశనగ, మల్బరీ, మొక్కజొన్న, తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు నిర్దిష్టంగా పాలకులు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రభుత్వాల సీడింగ్ ఏజెన్సీలో ఏర్పాటు చేశాయని కానీ వ్యవసాయశాఖ సరైన అవగాహన కల్పించకపోవడంతో రైతులు ఆ ఫలితాలు పొందడంలే దన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి రైతులు, రైతు నాయకులు, మేధావులు, తదితరులు సంఘటితం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళతామన్నారు. ఒకవేళ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే రైతు కోసం పోరాటాలకు కూడా సిద్ధమని ప్రకటించారు.



. డి.సోమశేఖర్‌రెడ్డి,

## అదుపు తప్పి..ఆవేదన నింపి..!

### : కంబగిరిస్వామికి వెళ్లి వస్తుండగా ప్రమాదం - వేములపాడు వాసుల్లో ఒకరు మృతి ఇద్దరికి తీవ్రగాయాలు



సంఘటనా స్థలంలోనే మృతిచెందిన నాగరాజు



తీవ్రంగా గాయపడిన ప్రసాద్



ప్రాణాపాయ స్థితిలో పడిపోయిన పులిరాజు

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 29, ప్రభాతవార్తః ద్విచక్ర వాహనాన్ని నియంత్రించలేక అదుపు తప్పి పడిపోవడంతో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితికి చేరుకోవడం వారి కుటుం బాల్లో ఆవేదన మిగిల్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేర కు.. యాడికి మండలం వేములపాడుకు చెందిన చాకలి నాగరాజు, ప్రసాద్, ఇగుదూరుకు చెందిన పులిరాజు తదితరులు గురువారం ప్యాపిలి మండలం కంబగిరయ్య వద్ద జరిగిన బంధువుల కేశఖండన కార్యక్రమానికి ద్విచక్ర వాహనంలో వెళ్లి వస్తున్నారు. వంకమిట్టపల్లి వద్దకు రాగానే ముందు వెళు తున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో వీరి వాహనం అదుపుతప్పి కిందపడపోయింది. రాళ్లతో కూడిన ప్రాంతం కావడంతో ముగ్గురికి రక్తస్రావం తో కూడిన బలమైన గాయాలయ్యాయి. భార్య, ముగ్గురు పిల్లలున్న వేములపాడుకు చెందిన చాకలి నాగరాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇగుదూరుకు చెందిన అవివాహితుడైన పులిరాజు, భార్య ఇద్దరు పిల్లలున్న వేములపాడుకు చెందిన ప్రసాద్‌లు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లారు. వీరి వెనుక వస్తున్న బంధువులు వీరి పరిస్థితిని గమనించి వెంటనే ఆటోల్లో యాడికి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. పనివేళల గడువు ముగియ డంతో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గంటకు పైగా వైద్యం కోసం ఎదురుచూసిన బంధువులు గాయాలపాలైన వారిని గుత్తి ఆసుపత్రికి తరలి ంచారు. అక్క డి నుంచి మె రుగైన వైద్యం కోసం వాహనం అదుపుతప్పడంతో మృతుడు, క్షతగాత్రుల కుటుంబాలు, బంధువుల్లో తీవ్ర విషాదం నెలకొంది. రాచర్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అట్టహాసంగా సామూహిక శ్రీమంతాలు - హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

యల్లనూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 50 మంది గర్భవతులకు శ్రీమంతం నిర్వహించి ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరెలు, గాజులు, పండ్లు, పూలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఐసిడిఎస్ సిడిపిఓ భారతి, సూపర్‌వైజర్ రాజమణి, టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాం జినేయులు, మాజీ జెడ్‌పిటిసి కొత్తమిద్దె రమణ, సర్పంచు కుళ్లాయప్ప నాయుడు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, మోహన్‌నాయుడు, వేణుగోపాల్ నాయుడు, సదాశివారెడ్డి, శరత్‌కుమార్, శ్రీనివాసులరెడ్డి, రఘు, డిష్ రాము, దొడ్లో సుబ్బరాయుడు, జగన్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



గర్భవతులకు చీరె అందచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వసనీయతను పెంపొదించండి - జిల్లా ఎస్‌పి వి.రత్న




మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి వి.రత్న



హాజరైన పోలీసులు అధికారులు



ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఎస్‌పి

పుట్టపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త
పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా పోలీసు లు పని చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్నా ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు నెలవారినేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టి, ఫోక్సో, రోడ్డు ప్రమాదాలు తదితర పెండింగ్ కేసులను సమీక్షించారు. కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసు కొని, వాటి దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయుటకు తీసుకోవాల్సిన చర్యల పై సలహాలు సూచనలు చేశారు. వీటిపై దృష్టి సారించడం ద్వారా జిల్లాలో క్రైం రేట్ తగ్గించవచ్చన్నారు. సిబ్బంది ప్రజలతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరించాలని, ఎస్ఐ ఆ పై స్థాయి అధికారులు బాధితులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి రవాణ, విక్రయాలపై ప్రత్యేక ధృష్టి పెట్టి దాడులు చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో కాలనీలను సందర్శి స్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చాలాకాలం పెండింగ్‌లో ఉన్న కేసులన్నీ త్వరగా పరిష్కరించాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలను గుర్తించి అక్కడ ఏఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని, చోరీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే కేసులను ఛేధించాలన్నారు. స్టేషన్ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాతనే రస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, టెక్నాలజీని ఎలా ఉపయోగించు కోవాలన్న అంశాలపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. మెగా లోక్ అదాలత్ నందు కేసుల పరిష్కారం కోసం ఏఏ కేసులు ఉన్నాయో బాది తులతో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరచిన 36 మంది ఎస్ఐలు, పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్‌పితో పాటు లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిఎస్‌పిలు శ్రీనివాసులు, శ్రీలత, మహేష్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్, సిఐలు పాల్గొన్నారు.

## నగరంలో పనుల వేగవంతానికి కృషి చేయండి

### - స్టాండింగ్ కమిటీ సభ్యులను అభినందించిన అనంత

అనంతపురం సిటీ, ఆగస్టు 29 ప్రభాతవార్త
నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని నూతనంగా ఎంపికైన స్టాండింగ్ కమిటీ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ స్థానాలకు జరిగిన ఎన్నికలో వైసీపీకి చెందిన సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. స్టాండింగ్ కమిటీ సభ్యులుగా తమకు అవకాశం కల్పించి తాము ఏకగ్రీవంగా ఎంపికయ్యేలా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి నూతనంగా ఎంపికైన స్టాండింగ్ కమిటీ సభ్యులు గురువారం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో మంజూరైన పనులతోపాటు నగర పాలక సంస్థ నిధులతో జరుగుతున్న పనులు త్వరిత గతిన పూర్తి అయ్యేలా స్టాం డింగ్ కమిటీ సభ్యులు చొర వ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్టాం డింగ్ కమిటీ సభ్యులు నరసిం హులు, అనిల్ కుమార్‌రెడ్డి, సుజా త, రహంతుల్లా, నాగవి లతలు సన్మా నించారు. వీరి తో పాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న నగర పాలక స్టాండింగ్ సభ్యులు

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై యువతీ యువకులకు అవగాహన అవసరం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 29 ప్రభాతవార్త
హెచ్ఐవి, ఎయిడ్స్‌పై యువతీ యువకులకు అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ 2024-25లో భాగంగా 5 కె రెడ్ రన్ మారథాన్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ మారథాన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, సర్వజన ఆసుపత్రి, కోర్టు రోడ్డు మీదుగా తిరిగి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు చేరుకుంది. ఈ మారథాన్‌లో వివిధ కళాశాలలకు చెందిన 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతీ యువకలు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి వుండి తమ మిత్రులు, కుటుంబసభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని వారి పట్ల ప్రేమ అభిమానాలు కలిగి వుండాలన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఈబి.దేవి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్‌కు చికిత్స లేదని దీనిపై అనుమానాలు వుంటే ప్రభుత్వాసుపత్రిలో ఉచిత పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివాకర్‌రెడ్డి, జిల్లా క్రీడాధికారి ఎస్‌కె షఫి, జిల్లా సూపర్‌వైజర్ జివి రమణ, రెడ్ రిబ్బన్ సమన్వయకర్త డాక్టర్ గిరిధర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, డెమో త్యాగరాజ్, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారులు మురళిమోహన్, నారాయణస్వామి, చైల్డ్‌ఫండ్ ఇండియా రమేష్, వైద్య ఆరోగ్యసిబ్బంది, వివిధ కళాశాలల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



. 5కె రెడ్ రన్ మారథాన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## ఆర్‌టిసి డిపోకు 30 నూతన బస్సులను కేటాయించాలని

### రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త
మడకశిర ఏపి ఆర్టిసి డిపోకు 30 నూతన బస్సులను ఏర్పాటు చేయాలని గురువారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డిను ఎమ్మెల్యే రాజు కలిసి వెనుకబడిన ప్రాంతమైన మడకశిరలోని ఆర్‌టిసి డిపో 2009 లో ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటికీ ఈ ప్రాంత అవసరాలకు తగ్గట్టుగా బస్సులను కేటాయించకపోవడం వలన ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న కారణంగా మడకశిర ఆర్టిసి డిపోకు ప్రత్యేకంగా 30 నూతన బస్సులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ప్రజలకు రవాణా సౌకర్యంతోపాటు డిపోకు ఆదాయం కూడా చేకూరుతుందని శాసన సభ్యులు ఎంఎస్.రాజు కోరారు. అనంతరం డిపోలో మౌలిక సదుపాయాలపై సిసిరోడ్డు, ఇతర వసతులు కల్పించి డిపో అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు.



రవాణా శాఖ మంత్రిని కలిసి డిపోకు 30 నూతన బస్సులు ఏర్పాటు చేయానలి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

## 6వ వర్ధంతి సందర్భంగా హరికృష్ణకు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త
.తెలుగుదేశం పార్టీ మాజీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సినీ నటుడు, చైతన్య రథసారధి, ఆత్మీయుడు, స్వర్గీయ నందమూరి హరికృష్ణ 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నివాళులు అర్పించారు. ఆమెతోపాటు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కౌమార దశలో తీసుకోవాల్సిన ఆరోగ్య సమస్యల పై అవగాహన

బుక్కరాయసముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త
కౌమారదశలో తీసుకోవాల్సిన ఆరోగ్య సమస్యల పై గురువారం బుక్కరాయసముద్రం మండల పరిలోని కొర్రపాడు సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించినట్లు కొర్రపాడు వైద్యాదికారి డాక్టర్ వినోదుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ ఆరోగ్యసమస్యలు సరైయిన వివాహ వయసు ఆడపిల్లకు 18 సంవత్సరాలు మగపిల్లవానికి 21 సంవత్సరాలు నిండాలన్నారు. చిన్నవ యసులో వివాహం చేయడం వల్ల బాలికలకు కలిగే నష్టల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకులపాఠశాల ప్రధానోపాధ్యాని విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ యస్ పర్వీన్, సూపరైజర్స్ కేశవయ్య, శ్రీదేవి, రాజేంద్రప్రసాద్, రామలక్ష్మి, ఆశావర్కర్ తిరుపాలమ్మ గురుకులపాఠశాల సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.



కౌమారదశ పిల్లలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాదికారి వినోదుకుమార్

## సత్యసాయి కార్మికులుచేస్తున్న సమ్మెకు సిపిఎం,సిపిఐ మద్దతు

బుక్కరాయసముద్రం ఆగస్టు 29 ప్రబాతవార్త
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి వాటర్ సప్లైయి ప్రాజెక్టు కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప మండల కార్యదర్శి కుళాయప్ప,సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి మద్దతు ఇచ్చారు.ఈ సందర్భంగ వారు మ్టాలడుతూ సత్యసాయి కార్మికులు గత 8 రోజుల నుండి న్యాయమైయిన కోర్కెలు బకాయి వేతనాలు ఇవ్వాలని సమ్మెచేస్తున్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో లక్షలాది మంది ప్రజలకు దాహంతీరుస్తున్న కార్మికలకు 6 నెలలనుండి వేతనాలు ఇవ్వలేదు ప్రభుత్వం సత్యసాయి ప్రాజెక్టును నిర్వీయోగంచేస్తు మాసివేయడాని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.ప్రజలకు నాణ్యమైన నీళ్ళను అందిస్తున్న ప్రాజెక్టను వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించి ముందుకు తీసుకపోవాలన్నారు.కార్మికులకు సమస్యల కోసం స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చొరవతీసుకొని కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌గారితో మాట్లడి సమస్యలను పరిష్కరించాలన్నారు.బోర్డు ఎస్సీకి ఎన్నిసార్లు విన్నవించినా అదికారులు పట్టించుకోవడంలేదన్నారు .సమస్యలు పరిష్కరిం చకుంటే రాబోయే రోజుల్లోన్ల సమ్మెను మరింత ఉద్రృకతనుచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉపేంద్రకుమార్, రాఘ వేంద్రచారి, దేవదాసు, లక్ష్మన్న, కిస్టప్ప, విశ్వరూప. విశ్వనా థ్,న ల్లప్ప, భాస్క ర్, నారాయణ, వలి,నరేష్,నాయుడు, పోతలయ్య తదితిరులు పాల్గొన్నారు.




సత్యసాయి కార్మికులకు మద్దతు తెలుపుతున్న సిపిఐ,సిపిఎం నాయకులు

## ?ఇందిరమ్మ కాలనీలో వేసిన డ్రైనేజీ కాలువ నిర్మాణం పై విచారణ జరపాలి

బుక్కరాయసముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ఇందిరమ్మ కాలనిలో వేసిన డ్రైనేజీ కాలువల పై విచారణ జరిపి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ పై చట్టపరమైయిన చర్యలు తీసుకొవాలని సిపిఎంపార్టీ డిమాండు చేస్తుంది. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనిలో ఉపాదిహామి నిధులతో భూగర్భ డ్రైనేజుల నిర్మాణం చేపట్టారు.ఎఇ బాధ్యతలను మరచి పనులు చేయించడంతో కాలనివాసులు ఇబ్బందులు పడుచున్నారు.ట్యూబ్ లెవల్ లేకుండా వేసిన డ్రైనేజీ కాలువలు నీరు పల్లానికి చేరుతుంది.తలారి రాముడు ఇంటి నుండి ఆర్డిటీ ప్రహరీ గోడకింద ఆదెప్ప ఇంటివరకు ట్యూబ్ లెవల్ ఎత్తకుండ ఇష్టానుసారం కట్టారు.ఇంజనీరు వ్యవస్థకే తలవంపులు తెచ్చిన ఎఇ,రోడ్డుకు 4నుండి 5 అడుగుల ఎత్తు ఉండడంతో దాటుకోవడానికి వాహనదారులు,ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు.ఇప్పటికి ఎంతో మంది కాలనీ వాసులు ప్రమాదానికి గురైయినారు.ఎఇ పై చర్యలుతీసుకోవాలని కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప,మండల కార్యదర్శి నాగేంద్ర,నెట్టికంటి,సంజీవరెడ్డి,పుల్లయ్య తదితిరులు పాల్గొన్నారు.